క్లుప్తంగా

ఎక్స్‌గ్రేషియా అందజేత



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్: విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బాధితుడి కుటుంబానికి ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేశారు. మండలంలోని వానల్‌పాడ్‌కు చెందిన కదం భోజరాం కొన్నినెలల కిందట విద్యుదాఘాతంతో మృతి చెందాడు. దీంతో ఆయనకు విద్యుత్ శాఖ తరఫున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరైంది. ఈ మేరకు శనివారం పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మృతుడి తల్లి కదం అనుషాబాయికి చెక్కు అందించారు. విద్యుత్‌శాఖ ఏడీఈ కదం ఆదిత్య, బీజేపీ నాయకులు చందర్ పటేల్, సాయరెడ్డి, రాంపటేల్, రాకేశ్, కొండూరు సాయి, తదితరులు ఉన్నారు.

చెరువులను కాపాడుకోవాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న అటవీ అధికారులు

భైంసారూరల్: చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అటవీశాఖ రేంజ్ అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం అవగాహన కల్పించారు. నీటితో నిల్వ ఉండే చెరువుల్లో చెత్తాచెదారం వేయొద్దన్నారు. తిమ్మాపూర్ చుట్టూ గొలుసుకట్టు చెరువులు ఉండేవని నిర్వహణ లేక ఇప్పుడు ఎక్కడ కూడా నీరు ఉండడం లేదన్నారు. చెరువుల్లో ఇతర వ్యర్థాలతో నింపితే పూడిక పెరిగి నిల్వల సామర్థ్యం తగ్గిపోతుందన్నారు. చెరువుల్లో నీళ్లు ఉంటే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. వేసవిలో వన్యప్రాణులు, మూగజీవాలు, పశుపక్షాదుల దాహార్తి ఈ చెరువులే తీరుస్తాయన్నారు. అనంతరం చెరువులను కాపాడుకుందామని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. సిబ్బంది హరిలత, కీర్తిరెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

8న అఖిల భారత నిరసన



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఈనెల 8న అఖిల భారత నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న తెలిపారు. జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో ఇందుకు సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు గంగన్న, పీవోడబ్ల్యూ జిల్లా నాయకులు గంగామణి, లక్ష్మి, లలిత, కమల, చిట్టి పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ వేడుకల కన్వీనర్‌గా శ్రీనివాస్



ఆకుల శ్రీనివాస్

ఖానాపూర్: బీజేపీ ఆవిర్భావ వేడుకల జిల్లా కన్వీనర్‌గా ఖానాపూర్‌కు చెందిన ఆకుల శ్రీనివాస్ నియమితులయ్యారు. కోకన్వీనర్లుగా నర్సాపూర్‌కు చెందిన ఠాకూర్ అర్జున్‌సింగ్, ముథోల్‌కు చెందిన సుమన్, ఖానాపూర్‌కు చెందిన అమరవేణి రవీందర్ గౌడ్‌ను నియమించినట్లు జిల్లా కన్వీనర్ తెలిపారు. వేడుకల్లో భాగంగా ఈనెల 6న అన్ని బూత్‌ల పరిధిలో పార్టీ శ్రేణులు బీజేపీ జెండా ఎగురవేయాలని సూచించారు.

వేములవాడకు తరలిన భక్తులు

కుంటాల: వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర ఆలయంలో ఆదివారం జరిగే శ్రీ రాములోరి కల్యాణానికి కుంటాల నుంచి భక్తులు శనివారం బయల్దేరి వెళ్లారు. హనుమాన్ ఆలయంలో పూజలు అనంతరం మహిళలు మంగళహారతులు, డప్పు వాయిద్యాలతో భక్తులను సాగనంపారు.

నేడు కుస్తీపోటీలు

లోకేశ్వరం: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని బిలోలి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం రామాలయ ఆవరణలో కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు వీడీసీ సభ్యుల ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు మల్ల యోధులు సకాలంలో హాజరుకావాలని కోరారు. పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.5 వేల నగదు అందిస్తామని పేర్కొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



నిర్మల్‌చైన్‌గేట్: నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



నిర్మల్‌చైన్‌గేట్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



పూలమాల వేస్తున్న సమత ఫౌండేషన్ చైర్మన్



లోకేశ్వరం మండలం హవర్గలో..



బాసర బస్టాండ్ వద్ద విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

బాసర/సారంగపూర్/నిర్మల్‌చైన్‌గేట్/కుభీర్/లక్ష్మణచాంద/ఖానాపూర్/లోకేశ్వరం/నిర్మల్/కుంటాల/మామడ/లోకేశ్వరం: సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ సంఘాల భవనాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాసరలోని బస్టాండ్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం పాటుపడుతూనే అణగారిన వర్గాలను అభ్యున్నతి వైపు తీసుకెళ్లాలన్నా దృఢచిత్తంతో అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

- జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. పట్టణ అధ్యక్షులు కార్తీక్, సాయి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సాగర్, టెలికామ్ బోర్డు మెంబర్ రమేశ్ బుర్ర, అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి, లలిత, సుధాకర్, నాయకులు అయ్యన్నగారి రాజేందర్, భాస్కర్, మల్లేశ్, విజయ్, లింబాద్రి ఉన్నారు.
- బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఎన్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఉపాలీ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న, విట్టల్ పాల్గొనారు.



కుభీర్: నివాళులర్పిస్తున్న నాయకులు



లక్ష్మణచాంద తహసీల్దార్ కార్యాలయంలో..



సారంగాపూర్‌లోని అంబేద్కర్ సంఘ భవనంలో..



మామడలో..



ఖానాపూర్: జగ్జీవన్ రామ్ జయంతిలో పాల్గొన్న నాయకులు



కుంటాలలో పాల్గొన్న విద్యార్థులు

పరామర్శ



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించడంతో వేల్పూర్ రాజశేఖర్, రంజిత్, రాకేశ్‌లకు చెందిన వడ్రంగి షెడ్లు దగ్ధమయ్యాయి. మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఓలాలో ఓ దినపత్రిక విలేకరి గాజుల రామేశ్వరం తల్లి, అంబుగామ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సుదర్శన్ పటేల్ తల్లి ఇటీవల మృతిచెందగా, ఆ కుటుంబాలను పరామర్శించారు. భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్ వేర్వేరుగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీ మాజీ చైర్మన్ అశోక్, మాజీ ఎంపీపీ సయ్యాజి భోజారాం పటేల్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే, శంకర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దాసరి మధు, బెజ్జంకి ముత్యంరెడ్డి, యూనిస్, మండల యూత్ అధ్యక్షులు మహేశ్ ఉన్నారు.

నిర్మల్: నర్సాపూర్(జి) మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీరామ్ వెంకటరమణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని గ్రామస్తులు, యువకులు పరామర్శించారు. తలా కొంత నగదు పోగుచేసి రూ.21 వేలను శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

నిర్మల్: నర్సాపూర్(జి) మండలంలోని రాంపూర్‌లో శనివారం సీసీ రోడ్డు పనులను బీజేపీ నాయకులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.25 లక్షలతో ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నాయకులు ఠాకూర్ అర్జున్, మహిపాల్, రమేశ్, ప్రవీణ్, రమణ, ప్రణీత్, మహేశ్ వినోద్, మౌలానా, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

ఒమన్‌లో ఉగాది సంబురాలు



పాల్గొన్న తెలంగాణ ప్రజలు

ఖానాపూర్: గల్ఫ్ దేశం ఒమన్ (మస్కట్)లో ఒమాన్ తెలంగాణ సమితి ఆధ్వర్యంలో ఉగాది సంబురాలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఒమన్‌లోని ఇండియన్ సోషల్ క్లబ్ మల్టీపర్పస్ హాల్‌లో సమితి అధ్యక్షుడు, ఖానాపూర్ వాసి గుండేటి గణేశ్ ఆధ్వర్యంలో సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ వేడుకలు జరిగాయి. ఉగాది పంచాంగాన్ని పండితుడు విజయ్ చదివి వినిపించారు. మహిళలు అక్కడికి వచ్చిన వారందరికీ ఉగాది పచ్చడిని అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో కోకన్వీనర్ నూనె లక్ష్మణ్, సభ్యులు బుక్క శ్రీనివాస్, తమ్మిశెట్టి రమేశ్, మేడిశెట్టి అమరేందర్, సుంకరి రవి, కుమార్, షేక్ అహ్మద్, రాజేందర్‌రెడ్డి, రాధ, మాదవి రాజిరెడ్డి, రాధిక, రవి, శంకర్, ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

'సన్న బియ్యం' పకడ్బందీగా పంపిణీ చేయాలి

లోకేశ్వరం: ప్రభుత్వం పేదలకు అందించే సన్న బియ్యాన్ని రేషన్ డీలర్లు పకడ్బందీగా పంపిణీ చేయాలని భైంసా మార్కెట్ కమిటీ చెర్మన్ ఆనంద్‌రావు పటేల్ అన్నారు. మండలంలోని పుస్పూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రేషన్ బియ్యం అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చెర్మన్ రత్నాకర్‌రావు, నాయకులు సుదర్శన్‌రెడ్డి, షఫీ, నాలం గంగాధర్, గన్ను నర్సారెడ్డి, సంగెం నర్సయ్య, నారాయణ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, గన్ను సుధాకర్‌రెడ్డి, భూమన్న, బాపురావు పటేల్, రేషన్ డీలర్లు భూమన్న, గంగన్న పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

లక్ష్మణచాంద: విద్యార్థులు లక్ష్యంతో చదవాలని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు పేర్కొన్నారు. మండలంలోని కనకాపూర్‌లోని అక్షర ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పరచుకుని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో అశోక్ వర్మ, నిర్మల్ ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు భీంరెడ్డి, ఈటెల శ్రీనివాస్, డైరెక్టర్లు నరేశ్‌రెడ్డి, రాజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ నారాగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్, మాజీ సర్పంచ్ రాజేందర్, నాయకుడు సురేశ్ పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఆర్థికసాయం

కుంటాల: తెలంగాణ కోసం గడ్డెన్నవాగులో దూకి ప్రాణత్యాగంచేసిన ఉద్యమకారుడు, స్వర్ణకారుడు భాస్కరాచారి అని కలెక్టర్ పేషీలోని జూనియర్ అసిస్టెంట్ చేపూరి వినయ్‌బాబు కొనియాడారు. తన మొదటి నెల వేతనం నుంచి రూ.10వేల నగదును భాస్కరాచారి భార్య నాగలక్ష్మికి కొండాపూర్‌లో శనివారం అందించారు. చంద్ర ప్రకాశ్ ఉన్నారు.

ఎగ్గాంలో మహాయజ్ఞం

భైంసారూరల్: మండలంలోని ఎగ్గాం గ్రామంలోని రామాలయంలో శనివారం మహాయజ్ఞం నిర్వహించారు. పలు జంటలు ఈ యజ్ఞంలో పాల్గొన్నారు. అధికసంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ఖానాపూర్: రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని సత్తనపల్లి, అడవి సారంగాపూర్, తర్లపాడ్, పాత తర్లపాడ్ గ్రామాల్లో శనివారం జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణకు పోరాడాలని అన్నారు. అంతకుముందు రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేయించారు. దేశంలో అలుముకున్న చీకట్లను తొలగించడానికి మహాత్మాగాంధీ అహింసాయుత మార్గంలో ఉద్యమాన్ని చేపట్టి దేశాన్ని విముక్తి చేశారన్నారు. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కోట్లాదిమంది తలరాతలు మార్చారన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి గోపాల్‌రెడ్డి, రాజేశ్వర్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దయానంద్, షబ్బీర్‌పాషా, ఏఎంసీ చైర్మన్ భూషన్, వైస్ చైర్మన్ మాజిద్, మున్సిపల్ మాజీ చైర్మెన్లు చిన్నం సత్యం, అంకం రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.

కడెం: రాజ్యాంగం జోలికి వస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండలంలోని ఉడుంపూర్, కల్లెడ, నవాబ్‌పేట్, పాండ్వాపూర్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతీ గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రాజ్యాంగం ద్వారా గెలిచి, రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్న బీజేపీ నేతల తీరు సరికాదన్నారు. ఏఎంసీ చైర్మెన్ భూషణ్, నాయకులు సతీశ్‌రెడ్డి, మల్లేశ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

సారంగపూర్: భారత రాజ్యాంగాన్ని రక్షించునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య అన్నారు. కౌట్ల(బి), శాంతినగర్ కాలనీల్లోని అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్రకు తెరతీసిందని అన్నారు. ఇదే జరిగితే రాజ్యాంగ ఫలాలు ప్రజలకు దక్కకుండా పోతాయని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్న ఉద్దేశంతో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలను జాగృతం చేస్తున్నామని అన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరత రాజేశ్వర్, మార్కెట్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పలు గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం కొనసాగింది. రాచాపూర్, బాబాపూర్, పార్‌పెల్లి తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, నాయకులు ఓస రాజేశ్వర్, సిరాజ్, లింగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవి, రమేశ్, రజనీకాంత్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్ గ్రామంలో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం ఊరేగింపుగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. భైంసా మార్కెట్ కమిటీ చెర్మన్ ఆనంద్‌రావు పటేల్, కాంగ్రెస్ మండల కన్వీనర్ గడ్డం సుదర్శన్‌రెడ్డితోపాటు షేఫీ, పీఏసీఎస్ చెర్మన్ రత్నాకర్‌రావు, నాయకులు నారాయణ్‌రెడ్డి, నర్సారెడ్డి, నర్సయ్య, సుధాకర్ రెడ్డి, భోజన్న ఉన్నారు.



అడవిసారంగాపూర్‌లో రాజ్యాంగాన్ని చూపుతున్న ఎమ్మెల్యే



పార్‌పెల్లిలో విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఉపాధి పనులు పరిశీలన

నిర్మల్: గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నిరోధించడానికి ఉపాధి పనులు దోహదపడుతున్నాయని టీఏ రవీందర్ పేర్కొన్నారు. నర్సాపూర్(జి) మండలం గొల్లమాడలో శనివారం చెరువుల్లో పూడిక తీత, అడవుల్లో వర్షపు నీరు నిల్వ ఉండేలా ట్రెంచ్ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి కూలీ డబ్బులను రూ.307కు పెంచిందన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి పని కల్పిస్తామన్నారు.

సనాతన హిందూ ధర్మాన్ని పాటించాలి


ఖానాపూర్: ప్రతిఒక్కరూ సనాతన హిందూ ధర్మాన్ని పాటిస్తూ జ్ఞానంతో ధైర్యంగా జీవించాలని భగవద్గీత ప్రచారకుడు శ్రీ రాధా మనోహర్‌దాస్ స్వామిజీ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో మాజీ కౌన్సిలర్ జన్నారపు విజయలక్ష్మి–శంకర్ నివాసంలో కాలనీవాసులకు శనివారం పలు ప్రవచనాలు బోధించారు. భగవద్గీతను పఠించడం ద్వారా ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో సీతారామాంజనేయ ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పండితులు కీర్తి రాఘవశర్మ, నాయకులు పదాల రాజశేఖర్, అల్లాడి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లింగేశ్వర్, కిషన్‌రెడ్డి, అశోక్‌రావు పాల్గొన్నారు.



బోధిస్తున్న రాధా మనోహర్ స్వామిజీ

అలరించిన అష్టావధానం

భైంసాటౌన్: పట్టణ శివారులోని వేదం తపోవన్‌లో శనివారం నిర్వహించిన అష్టావధానం అలరించింది. ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, ఎంవీ పట్వర్ధన్ అవధానిగా, కదారి దశరథ్ సంచాలకుడిగా వ్యవహరించారు. పృచ్ఛకులు, పద్య కవులు డాక్టర్ కోవెల శ్రీనివాసచార్యులు నిషిద్ధాక్షరి, దాసరి సాయన్న సమస్య, జాదవ్ పుండలిక్‌రావు పాటిల్ దత్తపది, పీసర శ్రీనివాస్‌గౌడ్ న్యాస్తాక్షరి, బసవరాజు ఆశువు, కొండూరు పోతన్న చందోభాషణం, గంగుల చిన్నన్న అప్రస్తుత ప్రసంగం, సల్ల రాంకిషన్ వర్ణన, పృచ్ఛకులుగా ఉన్నారు. ముఖ్య అతిథిగా వామన్‌రావు పాల్గొన్నారు. అనంతరం ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ కవులను సన్మానించారు.



అష్టావధానంలో పాల్గొన్న కవులు